మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

దీపావళి శుభాకాంక్షలు

శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.

- దీవకొండ దామోదర్‌రావు, సీఎండీ, తెలంగాణ పబ్లికేషన్స్

పాఠకులకు గమనిక

దీపావళి పండుగ సందర్భంగా గురువారం (31-10-2024) మా కార్యాలయానికి సెలవు. కావున శుక్రవారం (1-11-2024) సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం (2-11-2024).

-ఎడిటర్

గురువారం THURSDAY 31.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 146 ‖ వెల (Price) రూ.6.50 | దీపావళి

గురువారం, సూర్యోదయం: 6-14, సూర్యాస్తమయం: 5-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి పగలు 3-53 వరకు, తదుపరి అమావాస్య. నక్షత్రం: చిత్త రాత్రి 12-44 వరకు. వర్జ్యం: ఉదయం 6-44 నుంచి ఉదయం 8-32 వరకు. రాహుకాలం: పగలు 1-25 నుంచి పగలు 2-51 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-40 నుంచి పగలు 3-26 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-32 నుంచి రాత్రి 7-20 వరకు. నరక చతుర్దశి, ధనలక్ష్మీ పూజలు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

బీసీ రిజర్వేషన్లకు డెడికేటెడ్ కమిషన్

- వెంటనే ఏర్పాటు చేయాలన్న హైకోర్టు
- రిజర్వేషన్ల స్థిరీకరణ బాధ్యతల నుంచి ప్రస్తుత బీసీ కమిషన్‌ను తప్పించాలి
- సుప్రీం మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలి
- రెండు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలి
- నివేదికను న్యాయస్థానానికి సమర్పించాలి
- ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు
- తదుపరి విచారణ నవంబర్ 21కి వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు సేకరించే వివరాల కోసం పూర్తిస్థాయి కమిషన్‌ను వెంటనే ఏర్పాటుచేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు ప్రక్రియను రెండు వారాల్లో పూర్తిచేయాలని నొక్కిచెప్పింది. తదుపరి విచారణను నవంబర్ 21వ తేదీకి వాయిదా వేసింది. ఆ లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ కోసం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయకుండా, రాష్ట్ర బీసీ కమిషన్‌కు ప్రభుత్వం అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాజ్యసభ మాజీ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తాజాగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా బుధవారం విచారణ చేపట్టారు. రిజర్వేషన్ల స్థిరీకరణకు 2వ పేజీలో

ఉచిత బస్సుకు మంగళం!

ఏడాదిన్నరకే ఎత్తేయనున్న కర్ణాటక ప్రభుత్వం

కసరత్తు మొదలు పెట్టిన కాంగ్రెస్ సర్కార్

బస్సు టికెట్లకు డబ్బులు కడతామని మహిళలే చెప్తున్నారన్న డిప్యూటీ సీఎం డీకే

పథకాన్ని త్వరలోనే సమీక్షిస్తామని ప్రకటన

బెంగళూరు, అక్టోబర్ 30: కర్ణాటక మహిళలకు కాంగ్రెస్ సర్కారు షాక్ ఇవ్వనుంది. గ్యారెంటీల పేరుతో ఆకర్షించి ఓట్లు వేయించుకున్న ఆ పార్టీ ఇప్పుడు ఉచిత పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తున్నది. అధికారంలోకి వచ్చిన నెల రోజులకే ఆడంబరంగా ప్రారంభించిన ఉచిత బస్సు పథకానికి ఏడాదిన్నరకే మంగళం పాడుతున్నది. ఈ పథకాన్ని నిలిపేసేందుకు ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. మహిళలే ఈ పథకం వద్దంటున్నారని చెప్తూ పథకాన్ని ఎత్తేసే ప్రయత్నం చేస్తున్నది. బుధవారం కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఈ విషయాన్ని చెప్పకనే చెప్పారు. చాలా మంది మహిళలు తాము బస్సు టికెట్లకు డబ్బులు కడతామని చెప్తూ ప్రభుత్వానికి సోషల్ మీడియా, ఈమెయిల్ల ద్వారా చెప్తున్నారని డీకే శివకుమార్ పేర్కొన్నారు. అందుకే రవాణా 7వ పేజీలో

బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్

నాదర్‌గుల్‌లో 290 ఎకరాలపై కన్ను

దీపావళి 'ఎక్స్‌ప్లోజివ్' స్టోరీ



లావణి పట్టా భూములకు ఎసరు

కేసీఆర్ సర్కార్‌లో ల్యాండ్‌పూలింగ్‌కు కసరత్తు చేసిన హెచ్ఎండీఏ

రైతులతో చర్చలు విఫలంతో వాయిదా పడిన భూ సేకరణ

తాజాగా బిగ్ బ్రదర్స్ ఎంట్రీ.. అనధికారికంగా ల్యాండ్ పూలింగ్

రైతులతో అతుల్యం హోమ్స్ ఒప్పందం

లే అవుట్ తర్వాత ఎకరాకు వెయ్యి గజాలు, రూ.10 లక్షలు ఇచ్చేలా డీల్!

రైతులకు అడ్వాన్స్‌గా 2 లక్షలు .. 'ప్రభుత్వ పెద్ద' బంధువులే డైరెక్టర్లు

ప్రాజెక్టు విలువ 2600 కోట్ల పైనే .. వ్యవహారంలో కాంగ్రెస్ ముఖ్య నేత





వెయ్యి గజాల స్థలం, రూ.10 లక్షలు ఇస్తామంటూ రైతులతో చేసుకున్న అగ్రిమెంట్ కాపీ

దశాబ్దాల కింద నిరుపేద రైతులకు పంపిణీ చేసిన భూములవి.. అప్పటి నుంచీ అవి లావణి పట్టాల కింద రెవెన్యూ రికార్డుల్లో కొనసాగుతున్నాయి. కాలక్రమేణా పట్టణీకరణతో వాటి చుట్టూ వందలాది కాలనీలు వెలిశాయి. ప్రస్తుతం అక్కడ చదరపు గజం రూ.40-50వేల వరకు పలుకుతున్నది. హెచ్ఎండీఏ ద్వారా ఆ భూములను ల్యాండ్ పూలింగ్ కింద అభివృద్ధి చేయాలని గత కేసీఆర్ సర్కార్ నిర్ణయించింది. అటు రైతులు, ఇటు ప్రభుత్వానికి ప్రయోజనకరంగా ఉంటుందని భావించింది. కానీ రైతులతో చర్చలు సఫలం కాకపోవడంతో ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

తాజాగా లావణి పట్టాల రైతులతో చర్చలు మొదలయ్యాయి. కాకపోతే హెచ్ఎండీఏ అధికారులతో కాదు! ప్రభుత్వ పెద్ద సోదరులు, బంధువులతో! ఈ మేరకు జరిగిన చర్చల్లో కొందరు రైతులతో ఒప్పందాలు కూడా పూర్తయ్యాయి. బాజాప్తా వంద రూపాయల స్టాంపు పేపరుపై 'అతుల్యం హోమ్స్' అనే కంపెనీ రైతులతో ఒప్పందాలు చేసుకున్నది. ఎకరాకు రూ.పది లక్షలు ఇవ్వడంతో పాటు వెయ్యి గజాల అభివృద్ధి చేసిన ప్లాటు ఇచ్చేలా డీల్ కుదుర్చుకున్నది. అడ్వాన్స్‌గా ఎకరాకు రూ.2 లక్షల చొప్పున ఇవ్వడంతో పాటు రికార్డులు చక్కబెట్టి ఎన్‌వోసీ వచ్చిన తర్వాత మిగతా నగదు ఇచ్చేలా 'సెట్'చేసుకున్నది.

కేసీఆర్ హయాంలో హెచ్ఎండీఏ తరపున ప్రభుత్వమే ల్యాండ్ పూలింగ్‌కు సిద్ధమైనందున లావణి పట్టా భూములకైనా నిబంధనలు అనుమతిస్తాయి. కానీ ఇప్పుడు ప్రభుత్వ భూములకు ప్రైవేట్ కంపెనీ ల్యాండ్ పూలింగ్ ఎలా చేస్తుందన్నది చర్చనీయాంశమైంది. గతంలో ప్రభుత్వం చేయాలనుకున్న ప్రాజెక్టును ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు ఎలా చేపడతారు? రూ.2000-2600 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును సమాంతర ప్రభుత్వంగా ప్రైవేట్ కంపెనీ ఎలా డీల్ చేస్తుంది? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. 2

నందనవనం ఖాళీ చేయించండి

- ఆక్రమించుకున్నవారిని వెంటనే వెళ్లగొట్టండి
- కబ్జాదారులపై కఠినంగా వ్యవహరించండి
- మూసీ నిర్వాసితులకు ఆ ఇండ్లు కేటాయిస్తం
- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): మూసీ నిర్వాసితుల కోసం నందనవనంలో రాష్ట్ర ప్రభు త్వం నిర్మించిన ఇండ్లను అక్రమంగా ఆక్రమించుకున్నవారిని తక్షణమే ఖాళీ చేయించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నందనవనంలో మూసీ నిర్వాసితులకు కేటాయించేందుకు అప్పటి ప్రభుత్వం ఇండ్లను నిర్మించింది. ఇవి ఆక్రమణకు గురికావడంతో బుధవారం సచివాలయంలో మహేశ్వరం నియోజకవర్గంలోని మంకాల్, నందనవనంలో ఉన్న ఇండ్ల సమస్య, కేటాయింపులపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాశ్, ప్రజావాణి నోడల్ అధికారి డి దివ్య, ప్రస్తుత రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి, గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్లుగా విధులు నిర్వర్తించిన డాక్టర్ ఎస్ హరీశ్, కే శశాంక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అక్రమంగా ప్రభుత్వ ఇండ్లను ఆక్రమించుకున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. కబ్జాదారుల నుంచి ఇల్లు విడిపించి బాధితులకు న్యా యం చేయాలని సూచించారు. దాదాపు 20 ఎకరాల్లో ఉండే నందనవనంలో కొంత మంది నిరుపేదలు గూడు నిర్మించుకున్నారు. గతంలో వాళ్లను ఖాళీ చేయించాలని ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించాయి. కానీ అక్కడి జనంలో పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీంతో నాటి సర్కార్ ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఇప్పుడు సర్కార్ కూడా అదే ప్రయత్నం చేయబోతుండటంతో పేద లు తీవ్రంగా వ్యతిరేకించే పరిస్థితులు ఉంటాయని అధికారులు చర్చించుకుంటున్నారు.

టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు

24 మంది సభ్యులతో కొత్త పాలక మండలి

తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు 8

మయోనీస్‌పై నిషేధం

రాష్ట్రవ్యాప్తంగా నిల్వ, అమ్మకంపై ఏడాది పాట బ్యాన్ 5

ఏఈవోల చర్చలు విఫలం

చేతులెత్తేసిన వ్యవసాయశాఖ కార్యదర్శి

మూకుమ్మడి సమ్మె దిశగా ఏఈవోల అడుగులు 2

రేవంత్..నీ కుర్చీ కాపాడుకో!

- నీ మంత్రులే నిన్ను ఫినిష్ చేస్తరేమో చూసుకో!
- సెల్ఫ్‌గోల్ చేసుకోకు.. నీ వికెట్ తీసేది బీఆర్ఎస్సే
- నిన్ను ఎలా డీల్ చేయాలో మాకు బాగా తెలుసు
- ఎన్నికలెప్పుడొచ్చినా బీఆర్ఎస్‌కు 100 సీట్లు గ్యారెంటీ
- కేటీఆర్ ప్రశ్నించే గొంతుక.. అందుకే పగబడుతున్నరు
- సంక్షేమ ప్రదాత కేసీఆర్‌తో.. శాడిస్టువైన నీకు పోలికా?
- మూసీపై మా విజన్ క్లియర్.. రియల్‌కు వ్యతిరేకం
- మల్లయ్య ఇల్లు కూల్చి మాల్ కట్టడమేనా నీ విజన్?
- మూసీ నుంచి వాడపల్లి వరకు పాదయాత్రకు రెడీ
- రేపా? ఎల్లుండా? టైం చెప్తే కేటీఆర్, నేనూ వస్తం
- మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

నీకు ఫుట్‌బాల్ ఒక్కటే వచ్చు.. నాకు క్రికెట్ మాత్రమే తెలుసు. గోల్ కొట్టేది మేమే.. వికెట్ తీసేది మేమే..కప్ గెలిచేది మేమే? ఈ లోపు హిట్‌వికెట్ కాకుండా చూసుకో. నీ మంత్రులే నిన్ను ఔట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నరు. కేసీఆర్ పెట్టిన భారీ అంబేద్కర్ విగ్రహానికి రేవంత్ దండం పెట్టడు కానీ, బాపూ విగ్రహం పెడతాడట. కట్టడం కాదు.. కూల్చుడే రేవంత్ పాలసీ. - హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): 'రేవంత్‌రెడ్డీ.. నన్ను డీల్ చేసుడు తర్వాత.. ముందు నీ సీఎం కుర్చీ చేజారిపోకుండా కాపాడుకో' అని మాజీ మంత్రి హరీశ్‌రావు హితవుపలికారు. తాను ఫుట్‌బాల్ ఆటగాడినని చెప్తున్న రేవంత్.. వచ్చే ఎన్నికల్లోపు సెల్ఫ్‌గోల్ కాకుండా, హిట్ వికెట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. ముందు సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా చూసుకోవాలని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో గోల్ కొట్టేది, వికెట్ తీసేది బీఆర్ఎస్సేనని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఆరు మంత్రి పదవులను నింపుకొనేందుకే రేవంత్‌కు కాంగ్రెస్ హైకమాండ్ అనుమతి ఇవ్వడం లేదని ఎద్దేవాచేశారు. మూసీపై బీఆర్ఎస్ విజన్ క్లియర్‌గా ఉన్నదని చెప్పారు. 'సుందరీకరణ పేరుతో మల్లయ్య ఇల్లు కూల్చి మాల్ కట్టవద్దు.. పేదలను కొట్టకు.. పెద్దలకు పెట్టకు' అని సూచించారు. మూసీ పునర్జీవానికి తాము వ్యతిరేకం కాదని, సుందరీకరణ పేరుతో కూల్చివేతలకు, రియల్ ఎస్టేట్ 5వ పేజీలో

చిట్టినాయుడూ.. కేసీఆర్ ఆనవాళ్లు నువ్వా తుడిచేది?

నువ్వు పరాయి చెప్పులు మోసిన నాడు

ఉద్యమానికి కేసీఆర్ ఊపిరి పోశారు

పదవుల కోసం తపన నీది.. తృణప్రాయంగా

వదిలేసిన ఘనత కేసీఆర్‌ది: కేటీఆర్

కేసీఆర్ తెలంగాణ సర్వనామం: వేముల

తెలంగాణ గుండె చప్పుడు కేసీఆర్ : సబిత

ఆనవాళ్లు చెరపడం రేవంత్ తరం కాదు: పల్లా

శాడిస్ట్ ముఖ్యమంత్రి రేవంత్..

సంక్షేమ సీఎం కేసీఆర్: దాసోజు 3

రేవంత్.. అసలు నువ్వుంటావా?: తుంగబాలు

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Venkobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹74	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
	115	199
	Retail Live Bird kg	Skin Less kg
	137	226

Conditions Apply. Issued in the interest of consumers

11 నెలల్లో అంతా ఖతం!

- ఉద్యోగాలు, ఉపాధి లేక యువత కకావికలం
- 16.6 శాతానికి ఎగబాకిన నిరుద్యోగిత రేటు
- దేశ సగటుతో పోల్చి చూస్తే 6.4% ఎక్కువ
- రాష్ట్రం కంటే ఎంతో మెరుగ్గా బీహార్, యూపీ
- పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే-2024లో వెల్లడి
- కేసీఆర్ పాలనలో కొలువుల ఖిల్లాగా తెలంగాణ
- గడిచిన పదేండ్ల పాలనలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో మొత్తంగా 25 లక్షల ఉద్యోగాల భర్తీ

తెలంగాణలో పడగవిప్పిన నిరుద్యోగం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): 'ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఏటా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి అమలు చేస్తాం' అంటూ యువత, నిరుద్యోగులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసలు రంగు బయటపడింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8వ పేజీలో

ఇవ్వాల్సింది ఐదు.. ఇచ్చింది ఒక్కటే

ఐదు డీఏలకు ఒకటే విదిలింపు

పాత బకాయిలను 17 వాయిదాల్లో చెల్లిస్తామని సర్కారు మెలిక 5

ప్రభుత్వ తీరుపై ఉద్యోగుల కినుక

- జనగామ మార్కెట్‌లో 'ఆగమాగం'

జనగామ వ్యవసాయ మార్కెట్‌లో అకాలవర్షం కారణంగా నీటిలో మునిగిన ధాన్యాన్ని ఎత్తుతున్న రైతులు